సాక్షి ఏలూరు

సోమవారం । 27 । జనవరి । 2025




భక్తుల తాకిడి

నరసాపురం రూరల్: ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేయించారు.



ఢమరుకం సమర్పణ

పెదపాడు: అప్పనవీడులోని అభయాంజనేయస్వామికి జవ్వాది సరోజిని జ్ఞాపకార్థం కుమారుడు వెంకయ్యనాయుడు మల్టీపర్పస్ ఢమరుకం సమర్పించారు.



ఉప్పాకపాడు విద్యార్థుల ప్రతిభ

ఉంగుటూరు: హేలాపురి బాలోత్సవంలో ఉప్పాకపాడు విద్యార్థులు ప్రదర్శించిన వృద్ధుల నాటిక లఘు నాటిక పోటీల విభాగంలో బహుమతి గెలుచుకుంది.

న్యూస్‌రీల్

దేశ సమైక్యతకు పాటుపడాలి



ఏలూరులో జెండా వందనం చేస్తున్న రేంజ్ ఐజీ అశోక్‌కుమార్

ఏలూరు టౌన్: దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన సమరయోధులకు ప్రతిఒక్కరూ నివాళులర్పించాలని, దేశ సమైక్యతకు పాటుపడాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరులోని రేంజ్ కార్యాలయంలో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ అన్నారు. ఏలూరులోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. జేసీ ధాత్రి రెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు.

ఉద్యోగులు ఆదర్శంగా నిలవాలి



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీల్‌కుమార్

ఏలూరు (టూటౌన్): రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఉద్యోగులు పనిచేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి, ఎనిమిదో అదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్‌కుమార్ పిలు పునిచ్చారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో న్యాయవాదులు విశేష కృషి చేయాలని, తద్వారా సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందని సూచించారు. ప్రతి వ్యక్తి సొంత లాభాన్ని కొంత త్యాగం చేసి సమాజాభివృద్ధికి పా టుపడాలని కోరారు. రెండో అదనపు జిల్లా జడ్జి పి. మంగాకుమారి, ఐదో అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి, పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి ఎస్.ఉమా సునంద, డీఎల్ఎస్ఏ జిల్లా కార్యదర్శి కె.రత్నప్రసాద్, న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఏపీపీ కోనే సీతారామారావు, ప్రభుత్వ న్యాయవాది బీజే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ట్రెజరీ ఎన్నికలు

ఏలూరు(మెట్రో) : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఖజానా శాఖ ఉద్యోగుల సంఘ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. శనివారం ఏలూరు జిల్లా ఖజానా కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించగా ప్రెసిడెంట్‌గా యూవీ పాండురంగారావు, సెక్రటరీగా కప్పల సత్యనారాయణ, ట్రెజరర్‌గా ఎల్.వెంకటేష్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం.మధుసూదనరావు, వైస్ ప్రెసిడెంట్‌లుగా పి.హరిబాబు, ఎ.శ్రీనివాసరావు, యు.రాజేష్‌కుమార్, ఎ.రమ కిరణ్మయి, జాయింట్ సెక్రటరీలుగా బి.నరసింహారావు, విద్యాసాగర్, డి.వరలక్ష్మిని ఎన్నుకున్నారు. జిల్లా ఏపీఎన్‌జీఓ సంఘ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

గణతంత్రం.. సమైక్య సంకల్పం



భారతమాతకు జేజేలు అంటూ..



గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్



ప్రసంగిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి



ఏలూరు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ శివకిషోర్, జేసీ ధాత్రిరెడ్డి, ఎమ్మెల్యే కామినేని



జైబోలో.. జైబోలో.. అంటూ..



విద్యార్థుల విన్యాసాలు



అగ్నిమాపక శకటం

- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- ఏలూరులో కలెక్టర్ పతాకావిష్కరణ

ఏలూరు (మెట్రో) : జిల్లావ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవాలు అంబరాన్నంటాయి. సమైక్యత భావాన్ని చాటుతూ మువ్వెన్నల జెండాలు రెపరెపలాడాయి. ఏలూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లానుద్దేశించి మాట్లాడారు. జిల్లాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామికాభివృద్ధిని కృషిచేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లాలో 13,435 ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పారు. జిల్లా, మండల అధికారులు జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 3.32 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించామన్నారు. ఆయిల్‌పామ్, కోకో సాగులో దేశంలోనే జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించిందన్నారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. జిల్లాలో రోడ్ల పరిస్థితిని మెరుగుపరుస్తున్నామని చెప్పారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా ఎస్పీ కె.ప్రతాప శివ కిషోర్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డీఎఫ్ఓ శుభం, ఎస్పీ కె.ప్రతాప శివకిషోర్, ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, నూజివీడు సబ్‌కలెక్టర్ బి.స్మరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్టాల్స్.. శకటాలు

ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 19,860 సంఘాల్లోని 1,73,054 మంది సభ్యులకు రూ.1,268.46 కోట్ల రుణాలను అందజేశారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. ఉద్యాన శాఖ, డీఆర్‌డీఏ-మెప్మా, మత్స్యశాఖ స్టాల్స్ మొదటి మూడు బహుమతులు పొందాయి. అలాగే ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయ, విద్యాశాఖ శకటాలకు ప్రథమ, విద్యుత్ పంపిణీ శకటానికి ద్వితీయ, పోలవరం ప్రాజెక్టు నమూనా, పౌరసరఫరాల శాఖ శకటాలకు తృతీయ బహుమతులు లభించాయి.



వందేమాతరం అంటూ..



స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి



పీఎం సూర్యఘర్ యోజన పథక శకటం



తెల్లంవారిగూడెం గిరిజన విద్యార్థుల నృత్యాలు



విద్యార్థినుల సందేశాత్మక ప్రదర్శన

భీమవరంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సందడి

భీమవరం: భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం రాత్రి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్ర బృందం సందడి చేసింది. సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ సంబరాల పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో చిత్రం హీరో, హీరోయిన్లు వెంకటేష్, ఐశ్వర్యరాజేష్, మీనాక్షి డ్యాన్స్‌లతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ముందుగా గాయకులు శ్రీకృష్ణ, రఘురామ్, మధుప్రియ, రోహిణి తదితరులు చిత్రంలోని పాటలు ఆలపించారు. అలాగే కళాశాల విద్యార్థులు డ్యాన్స్‌లతో ఆకట్టుకున్నారు. చిత్రంలో బులిరాజు పాత్రతో ఆకట్టుకున్న రేవంత్ తన మాటలతో ప్రేక్షకులను నవ్వించగా పాటల రచయితలు భాస్కర్‌భట్ల, చేగొండి అనంతశ్రీరామ్, సంగీత దర్శకుడు భీమ్స్ సినిమాలో పాటలు, డైలాగులతో అలరించారు. అనంతరం హీరో వెంకటేష్ మాట్లాడుతూ సంక్రాంతికి వస్తున్నాం సినిమా చిత్రీకరణ సమయంలో తప్పక హిట్ కొడతామని భావించామని, ప్రేక్షకులు ట్రిపుల్ బ్లాక్ బస్టర్ ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. సినిమా విజయం వెనుక దర్శకుడు అనిల్ రావిపూడి శ్రమ చెప్పలేనిదన్నారు. వచ్చే సంక్రాంతికి మరో బ్లాక్‌బస్టర్‌తో మీ ముందుకు వస్తామన్నారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత హిట్ కొట్టే సినిమా కోసం ఆలోచిస్తున్నానని, రెబర్‌స్టార్ ప్రభాస్‌తో సినిమా తీయడానికి ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి మాట్లాడుతూ సినిమాను ఇంత పెద్ద హిట్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలో నిర్వహించిన ఈ ఈవెంట్ తన కళాశాల రోజులను గుర్తుకు తెచ్చిందని మీనాక్షి అన్నారు. చిత్ర నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), కామినేని శ్రీనివాస్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, కోళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వేదికపై మాట్లాడుతున్న వెంకటేష్. చిత్రంలో హీరోయిన్లు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి, దర్శకుడు అనిల్ రావిపూడి, బాల నటుడు రేవంత్ (బులిరాజు)

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై గళం



ఏలూరులో కార్మికులు, రైతు సంఘాల నాయకుల నిరసన

ఏలూరు (టూటౌన్) : కేంద్రంలోని మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ఏలూరులో రైతులు, కార్మికులు కదం తొక్కారు. రిపబ్లిక్ డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా-కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా ఆదివారం పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వసంతమహల్ సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, వ్యవసాయ కార్పొరేటీకరణ విధానాలు ఆపాలంటూ నినాదాలు చేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (అన్నే భవనం) రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవనం) రాష్ట్ర కార్యదర్శి డి.ప్రభాకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గాయపడిన బాలుడు మృతి

కైకలూరు: మండవల్లి మండలం భైరవపట్నంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మూడేళ్ల బాలుడు ఆదివారం ప్రాణాలు విడిచాడు. ఈనెల 24న రాత్రి భైరవపట్నంలో గ్యాస్ సిలిండర్లు పేలి తొమ్మిది గుడిసెలు దగ్ధమైన విషయం తెలిసిందే. ప్రమాదానికి కారణమైన గుడిసెలోని దుబ్బా వంశీ (25), అతని భార్య అన్ను (21), వారి కుమారుడు విక్కీ (3)తో పాటు మరో ముగ్గురు కుటుంబసభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా బాలుడు విక్కీ మరణించాడు. వంశీ, అన్ను పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. వంశీ మృతదేహాన్ని నందివాడ మండలం పోలుకొండలోని తాతయ్య ఇంటికి తరలించారు. క్షతగాత్రుల్లో నక్కల షారుఖాన్ (45), అతని కుమారులు చరణ్ (19), కార్తీక్ (18)లను కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం తమిళనాడులోని వెల్లూరుకు తరలించారు.



బాలుడు విక్కీ మృతదేహం

బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక

ఏలూరు రూరల్: విజయవాడలో ఈనెల 28 నుంచి అండర్-23 అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు జరగనున్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గవ్వ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా మహిళా జట్టును ఆదివారం ఏలూరు కస్తూరిబా బాలికల పాఠశాలలో ఎంపిక చేశామన్నారు. బి.లీలావతి, ఎ.టాలీఅనిత, జి.నాగదేవి, టి.జ్యోతి, పీఎస్ వినయ్‌శ్రీ, వి.యామిని, పి.జయశ్రీ, డి.సాయిభవాని, బి.దేవిశ్రీ, పాలకొల్లుకు చెందిన ఆర్.మహతి, డి.నందిని జట్టు సభ్యులుగా ఎంపికయ్యారని చెప్పారు.

పరిమళించిన మానవత్వం.. వరించిన పురస్కారం

మండవల్లి: కొత్త కారు కొనుక్కొని అప్పుడే పూజ చేసి వెళ్తుంటే రక్తం మడుగులో ఉన్న వ్యక్తిని తీసుకెళతామా.. మనకెందుకులే అని చాలా మంది తప్పించుకుంటారు. అయితే మండవల్లికి చెందిన ఆటోడ్రైవర్ కందుల శ్యామ్ అలాకాదు.. మానవత్వంతో తన ఆటోలో ఓ క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడాడు. రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా గుడ్ సమారిటన్ శ్యామ్‌గా గుర్తింపు పొంది ప్రశంసాపత్రం అందుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి.. కందుల శ్యామ్ గతేడాది నవంబరు 28న కొత్త ఆటో కొని విజయవాడ దుర్గమ్మ సన్నిధిలో పూజ చేయించి తిరిగి వస్తున్నాడు. మార్గమధ్యలో మండవల్లి మండలం లింగాలకి చెందిన ఆక్వా రైతు కాటి నిరీక్షణరావు ద్విచక్రవాహనంపై వెళుతూ అదుపుతప్పి రోడ్డుపై పడ్డారు. తలకు తీవ్రగాయం కాగా అపస్మారక స్థితికి చేరారు. మండవల్లి ఎస్సై సీహెచ్ రామచంద్రరావు ఘటనా స్థలానికి చేరుకుని దారిన వెళ్లే వాహనాలను ఆపినా ఎవరూ స్పందించలేదు. శ్యామ్ ఆటోని నిలిపి నిరీక్షణరావును గుడివాడ ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. దీంతో నిరీక్షణరావు ప్రాణాలు నిలిచాయి. శ్యామ్ మానవత్వాన్ని గుర్తించి ఆదివారం కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఆయనకు ప్రశంసాపత్రం, రూ.5 వేల నగదు అందించారు. శ్యామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సీఐ వి.రవికుమార్, ఎస్సై రామచంద్రరావు అన్నారు.



ఆటోడ్రైవర్ శ్యామ్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

క్లుప్తంగా

జోష్ నింపిన 'హై టీ'



'హై టీ' కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ కేపీఎస్ కిషోర్, జేసీ ధాత్రిరెడ్డి

ఏలూరు(మెట్రో): కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి 'హై టీ' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి సాదరంగా ఆహ్వానించారు. కలెక్టర్ బంగ్లాలో జరిగిన ఎట్ హోమ్ కార్యక్రమానికి ఎస్పీ కెపీఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, డీఎఫ్ఓ శుభకరణ్, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డీఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత అంబరీష్, డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, ఆర్అండ్‌బీ ఎస్ఈ జాన్ మోషే, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా, ఉద్యాన శాఖ డీడీ ఎస్.రామ్మోహన్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఐసీడీఎస్ పీడీ పి.శారద తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత, నృత్య కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు బహుమతులు అందించారు.

రాజ్‌భవన్ తేనీటి విందుకు జెస్సీ



బాల పురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీని అభినందిస్తున్న గవర్నర్ జస్టిస్ మహ్మద్ నజీర్

దెందులూరు: ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీకి ఆదివారం రాజ్‌భవన్‌లో అరుదైన గౌరవం, గుర్తింపు లభించింది. గవర్నర్ మహ్మద్ నజీర్ ఆహ్వానం మేరకు ఆదివారం రాజ్‌భవన్‌కు చేరుకున్న జెస్సీ, తండ్రి సురేష్, కుటుంబ సభ్యులకు గవర్నర్ స్వాగతం పలికారు. జెస్సీకి తేనీటి విందు ఇచ్చారు. స్కేటింగ్‌లో సాధించిన విజయం, శిక్షణపై అడిగి తెలుసుకున్నారు.

ఆహ్లాదం.. ఆటపాక పక్షుల తీరం



ఆటపాక పక్షుల కేంద్రంలో పర్యాటకుల బోటు షికారు

కైకలూరు: ఆటపాక పక్షుల కేంద్రం వద్ద పర్యాటకులు ఆదివారం సందడి చేశారు. బోటు షికారు చేస్తూ పెలికాన్ పక్షులను దగ్గర నుంచి వీక్షించారు. సమీపంలో చిల్డ్రన్స్ పార్కులో చిన్నారులు ఆటలాడుకున్నారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రంజిత్‌కుమార్ కొల్లేరు పక్షుల విశేషాలను అందరికీ వివరించారు.

ప్రతిభకు పురస్కారం

ఏలూరులో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ వెట్రిసెల్వి ఆదివారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్, రెవెన్యూ, పోలీసు, వైద్య ,ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్ తదితర విభాగాల్లోని అధికారులు, సిబ్బందికి ఆమె అవార్డులు ప్రదానం చేశారు.

–ఏలూరు(మెట్రో)



ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజు



ఎస్.శుభం, డీఎఫ్ఓ
నక్కా సూర్యచంద్రరావు, ఏఎస్పీ
వి.విశ్వేశ్వరరావు, డీఆర్ఓ
అచ్యుత్ అంబరీష్, ఆర్డీఓ, ఏలూరు
వి.శ్రీరామబాబు, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్
ఎస్‌కే హబీబ్ బాషా, వ్యవసాయశాఖ జేడీ
పి.సాల్మన్‌రాజు, ఏపీఈపీడీసీఎల్
వి.శ్రీలక్ష్మి, సివిల్ సప్లయిస్ మేనేజర్
కేఎస్ఎస్ సుబ్బారావు, జెడ్పీ సీఈఓ
ఎల్.దేవికా రాణి, సివిల్ సప్లయిస్
కేవీ సుబ్బారావు, పీడీ, డ్వామా
డీ.నీలాద్రి, లీడ్ మేనేజర్, ఫైనాన్స్, బ్యాంకింగ్
ఎస్.రామ్మోహనరావు, హార్టికల్చర్ అధికారి
జి.సత్యనారాయణ, హౌసింగ్ హెడ్



కె.విజయరాజు, పీడీ, డీఆర్‌డీఏ
ఎంవీ రమణమూర్తి, ఈఈ, పంచాయతీరాజ్
బి.తాతారావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ఏపీఎస్ఎస్ఎఫ్
జి.విజయ కుమారరాజు, సూపరింటెండెంట్
సీహెచ్ శ్రీవాణి, సూపరింటెండెంట్
ఎంఎల్‌వీఎస్ భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్
పి.స్పందన, సీనియర్ అసిస్టెంట్
ఎం.హరిప్రసాద్, జూనియర్ అసిస్టెంట్
సీహెచ్ దీప్తి శిరీష, జూనియర్ అసిస్టెంట్
బి.పావనిశ్రీ, జూనియర్ అసిస్టెంట్
పి.రాంబాబు, సబ్ కోఆర్డినేటర్



ఎస్.హరీష్, సీసీ టూ కలెక్టర్
పి.కృష్ణకాంత్, డేటా ఎంట్రీ ఆపరేటర్
వి.సుధారాణి, సీనియర్ అసిస్టెంట్
టి.జగదీశ్వరరావు, అడ్మిన్ అసిస్టెంట్
సీహెచ్.యశ్వంత్ సీసీ టు జాయింట్ కలెక్టర్
జి. శ్రీధర్, సీసీ టు జాయింట్ కలెక్టర్
టి.రామకృష్ణ, ఓఎస్ జేసీ
కె.శ్రీనివాసన్, డ్రైవర్
ఈ.నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్
జీవీ శేషగిరి, తహసీల్దార్
ఎస్‌డీ భ్రమరాంబ, తహసీల్దార్ (ఎఫ్ఏసీ)



వైవీఎస్ఆర్ కిషోర్, వీఆర్ఓ, దెందులూరు
కేవీ సారథి, సీనియర్ అసిస్టెంట్, పెదవేగి
జి.గాయత్రి, సూపరింటెండెంట్
జె.శ్రీనివాస నాయక్, ఎంఆర్ఐ, ఏలూరు అర్బన్
జె.శ్రీనివాస్, మండల సర్వేయర్
వి.ప్రశాంతి, కంప్యూటర్ ఆపరేటర్, పెదపాడు
డి.శ్రావణ్ కుమార్, డీఎస్పీ, ఏలూరు
ఎం.వెంకటేశ్వరరావు, డీఎస్పీ, పోలవరం
వి.రవికుమార్, సీఐ, కైకలూరు రూరల్
టి.సుధీర్, ఎస్ఐ, ద్వారకాతిరుమల
ఎస్‌కే.మదీనా బాషా, ఎస్ఐ, ఏలూరు వన్‌టౌన్



డి.రామకృష్ణ, ఎస్ఐ, చాట్రాయి
కె.రామకృష్ణ, సీఐ, నూజివీడు రూరల్
బి.వెంకటేశ్వరరావు, సీఐ, జీలుగుమిల్లి
సీహెచ్.రాజశేఖర్, సీఐ, సీసీఎస్, ఏలూరు
ఏ.చంద్రశేఖర్, ఎస్ఐ, సీసీఎస్, ఏలూరు
వి.క్రాంతిప్రియ, ఎస్ఐ, ఉమెన్ పీఎస్
బి.ఆదిప్రసాద్, సీఐ, డీసీబీ, ఏలూరు
కె.రాజారెడ్డి, ఎస్ఐ, డీసీఆర్‌బీ, ఏలూరు
ఎస్ఎస్ఆర్ గంగాధరరావు, ఎస్ఐ, డీసీబీ, ఏలూరు
జీఎస్‌పీ భావనకుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్
పి.జనార్దనరెడ్డి, డీపీఆర్, ఏలూరు



సీహెచ్.శివ సతీష్, స్పెషల్ పార్టీ ఆర్ఎస్ఐ
నరేంద్ర, ఆర్ఎస్ఐ, ఐటీ కోర్ టీమ్, ఏలూరు
పవన్ కుమార్, ఎస్ఐ, పోలవరం
డీ.త్రినాథ్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్
ఎన్‌వీ సూర్యకుమారి, అకౌంటెంట్
పి.సుధీర్‌బాబు, మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్
జి.వెంకటమణి, ఏడీ, వ్యవసాయ శాఖ
ఏ.చాముండేశ్వరి, ఎంఏఓ
కె.కాళిమాత ఏఓ, టెక్నికల్
జి.విద్యాసాగర్, ఏడీ, వ్యవసాయశాఖ



కె.మురళీ కృష్ణ, ఎంఏఓ
డి.వెంకన్న, ఆర్ఎస్‌కే ఇన్‌చార్జి, వట్లూరు
సీహెచ్.రవికుమార్, ఏఓ టెక్నికల్
ఎస్ఎస్ ప్రవీణకుమార్, ఎంఏఓ
రవిచంద్ర, డీఎస్పీ, జంగారెడ్డిగూడెం
డీఎం రూనాస్పిరాణి, ప్రిన్సిపల్, వట్లూరు
డాక్టర్ పీఆర్‌పీ శాంతకుమారి, మెడికల్ ఆఫీసర్
డాక్టర్ వై.మాధవి, మెడికల్ ఆఫీసర్
బి.వినోద్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్, జంగారెడ్డిగూడెం
డి.సిద్ధార్థ సూరజ్, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్
సీహెచ్.నరేష్, సీనియర్ అసిస్టెంట్



జి.లక్ష్మి ప్రమీల, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్
డాక్టర్ కే.రష్మి, సీఏఎస్, భీమడోలు
కె.అరుణకుమార్, ఏఎం, సివిల్ సప్లయిస్
జి.కృష్ణ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్
వై.లక్ష్మీనారాయణ, అకౌంటెంట్, గ్రేడ్-3
ఎం.మున్నం బాబు, టెక్నికల్ గ్రేడ్-3
ఎం.ఇందిర ప్రియదర్శిని, డేటా ఎంట్రీ ఆపరేటర్
సీహెచ్.సుబ్బారావు, డీపీఎం
కె.క్రాంతి కుమార్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్
బి.దీప, హార్టికల్చర్ ఆఫీసర్



ఎండీ సిర్రాజుద్దీన్ షరీఫ్, హౌసింగ్ మేనేజర్
డాక్టర్ కె.అన్నపూర్ణ, సీఏఎస్
డాక్టర్ భాగ్యశ్రీ, సీఏఎస్
ఎంబీఎస్‌కే కృష్ణ మూర్తి, కార్పొరేషన్ సూపరింటెండెంట్
పీవీఎస్ నాయుడు, ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్
కె.విజయలక్ష్మి, సీడీపీఓ, పెదపాడు
ఎం.కృష్ణవేణి, సీనియర్ అసిస్టెంట్, బుట్టాయగూడెం
జి.పాండురంగారావు, ఎక్సైజ్ అసిస్టెంట్
కె.ఉమామహేశ్వరరావు, ఏపీఈపీడీసీఎల్

గుబ్బల మంగమ్మ గుడికి పోటెత్తిన భక్తులు



గుబ్బల మంగమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు

బుట్టాయగూడెం: గుబ్బల మంగమ్మ తల్లి గుడికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మంగమ్మ తల్లిని దర్శించుకుని దూప, దీప నైవేద్యాలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, మినీ బస్సుల్లో భక్తులు తరలివచ్చారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మర్లగూడెం అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న పాటమ్మ తల్లిని, పసుపులమ్మ తల్లిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెలించుకున్నారు.

చెరువులో పడి విద్యార్థి మృతి



గుజ్జుల శివకుమార్

దెందులూరు: మండలంలోని సీతంపేటలో ఆదివారం విషాదం చోటు చేసుకుంది. సీతంపేట గ్రామానికి చెందిన గుజ్జుల శివకుమార్ కుమారుడు గణేష్ (10) ప్రమాదవశాత్తు నాగులచెరువులో పడి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న దెందులూరు ఎస్సై ఆర్.శివాజీ , సిబ్బంది గ్రామస్తుల సహకారంతో నాగులచెరువులో గాలింపు చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో జెడ్పీటీసీకి గాయాలు



ద్వారకాతిరుమల జెడ్పీటీసీ కారును ఢీకొట్టిన మినీ వ్యాన్

ద్వారకాతిరుమల: స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూల్ ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వెంకటరామన్నగూడెంలో జరుగుతున్న ఒక విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు శామ్యూల్ తన ఇద్దరి స్నేహితులతో కలసి కారులో వెళుతున్నారు. నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం దాటిన తరువాత రోడ్డు డివైడర్‌కు రంగులు వేసే క్రమంలో డైవర్షన్ ఇచ్చారు. దాంతో వాహనాల రాకపోకలు ఒకే మార్గం గుండా సాగుతున్నాయి. వెంకటరామన్నగూడెం యూనియన్ బ్యాంకు వద్దకు వచ్చేసరికి, తాడేపల్లిగూడెం నుంచి నల్లజర్ల వైపుకు వెళ్లే ఒక మినీ వ్యాన్ కారు ముందు భాగాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో కారు ధ్వంసం కాగా, అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

నేటి నుంచి బైబిల్ మిషన్ సభలు



నాచుగుంట వద్ద బైబిల్ మిషన్ మహాసభల కోసం ఏర్పాట్లు

ఉంగుటూరు: మండలంలోని నాచుగుంట వద్ద బైబిల్ మిషన్ మహా సభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేటి నుంచి మూడు రోజుల పాటు ఈ సభలు నిర్వహిస్తున్నారు. సభలకు వచ్చే వారికి తాగునీరు, భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. కోస్తా జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి విశ్వాసులు, పాస్టర్లు పెద్దసంఖ్యలో రానున్నారు.

ఘనంగా మాదిగ ఉత్సవ్



మాదిగ ఉత్సవ్ సభలో మాట్లాడుతున్న మనోజ్ గోర్థెలా

ముసునూరు: మాదిగ జాతిలో ప్రతి కుటుంబం నుంచి జాతిని ఉద్ధరించే న్యాయవాది ఉద్భవించాలని సుప్రీంకోర్టు న్యాయవాది, ఉత్తరాఖండ్ మాజీ డిప్యూటీ అడ్వకేట్ జనరల్ డాక్టర్ మనోజ్ గోర్థెలా అన్నారు. కాట్రేనిపాడు-చిల్లబోయినపల్లి సరిహద్దులోని మాదిగ కొండ ప్రాంగణంలో మండల నేతలు కంబాల రాంబాబు, గద్దల మోహనరావు ఆధ్వర్యంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు గురిందపల్లి చిట్టిమాదిగ అధ్యక్షతన మాదిగ ఉత్సవ్-2025 కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాదిగల ఆచారాలు, సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటుతూ మాదిగ కొండ వద్ద ఏటా మాదిగ ఉత్సవ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మాదిగ ప్రముఖులు, న్యాయవాదులు, వైద్యులు, ఉద్యోగులు తదితరులను సత్కరించారు.